వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### చట్టం ముందు అందరూ సమానులే
### - ఎన్నికల నిబంధనను అతిక్రమిస్తే కఠినచర్యలు
### - రాయచోటి డీఎస్పీ రామచంద్రారావు



### వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్షికోత్సవ వేడుకలు

:వైభవంగా సీతారాముల కళ్యాణం
:విశేష సంఖ్యలో హాజరైన భక్తులు



# కౌంటింగ్ కేంద్రంలో నిరంతర నిఘా

## రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సజావుగా, పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు.. కౌంటింగ్ కేంద్రంలో నిరంతర నిఘా కెమెరాలు, ప్రత్యేక భద్రతా చర్యలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంసీసీ అమలు, 144 సెక్షన్ పాటింపుపై జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నన్నారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఎంతో పటిష్టంగా పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రతా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 13,04,256 ఓట్లతో 79.57 పోలింగ్ టర్న్ అవుట్ నమోదయిందన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ద్వారా జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాలకు 22,669, కడప పార్లమెంట్ కు 22,657 ఓట్లు పోలయ్యాయన్నారు. కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో.. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఈవిఎం లను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు.

124- బద్వేలు నియోజకవర్గానికి సంబంధించి 272 పోలింగ్ స్టేషన్ల పోలింగ్స్ కు గాను 20 కౌంటింగ్ రౌండ్లు, 126- కడపకు సంబంధించి 287 పోలింగ్ స్టేషన్లకు 21 కౌంటింగ్ రౌండ్లు, 129-పులివెందులకు 301 పోలింగ్ స్టేషన్లకు 22 రౌండ్లు, 130-కమలాపురంకు 251 పోలింగ్ స్టేషన్లకు గాను 18 రౌండ్లు, 131- జమ్మలమడుగుకు 315 పోలింగ్ స్టేషన్లకు గాను 23.రౌండ్లు, 132-ప్రొద్దుటూరు 268 పోలింగ్ స్టేషన్లకు గాను 20 రౌండ్లు, 133-మైదుకూరు అసెంబ్లీ 269 పోలింగ్ స్టేషన్లకు గాను 20 కౌంటింగ్ రౌండ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 25న కౌంటింగ్ స్టాఫ్ కు మొదటి రాండమైజేషన్, జూన్ 2న రెండవ రాండమైజేషన్, అలాగే 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 5 గంటలకు 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కౌంటింగ్ ప్రక్రియ అంత కూడా ఎన్నికల సాధారణ/ కౌంటింగ్ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో జరుగుతుందన్నారు.కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని, కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటల లోపు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం/హాల్ లోకి అభ్యర్థి లేదా కౌంటింగ్ ఏజెంట్ ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సర్పంచ్, మేయర్, ఇతర కార్పోరేషన్ చైర్మన్ లు, లోకల్ బాడీ మెంబర్లు, తదితర ప్రజాప్రతినిధులకు కుడా అనుమతి లేదన్నారు.భద్రతా చర్యల్లో భాగంగా జూన్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ముపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు.. సంబందిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు
### - కర్నూలు రేంజి డీఐజీ సీహెచ్ విజయరావు

రాయచోటి గ్రామీణ, మే 22, ప్రభాతవార్త: కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్.విజయ రావు కర్నూలు రేంజ్ పరిధిలోని కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద తీసుకోవాల్సి న పకడ్బందీ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ బుధవారం నిర్వహించారు. జూన్ 4వ తేదీ జరిగే ఓట్ల లెక్కింపుపై తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పలు సూచనలు, సలహాలు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచాలని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. కమాండ్ కంట్రోల్ నుంచి పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని కౌంటింగ్ కేంద్రాల వద్ద నిర్ణీత దూరంలో అందరూ ఉండేలా చూడాలన్నారు. పెట్రోలు బంకులకు నోటీసులు జారీ చేసి పెట్రోలును బాటిళ్లలో, క్యాన్లలో అమ్మకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని మే 30 నుంచి ప్రతి జిల్లాల సరిహద్దు ప్రవేశం, నిష్క్రమణల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. డీఎస్పీలు, పోలీసు అధికారులకు, ఆయా కింది స్థాయి సిబ్బందికి బందోబస్తు ప్రణాళికపై చర్యలు తీసుకోవాలని బ్రీఫింగ్ చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ఎస్పై అధికారిని అబ్జర్వేషన్ అధికారిని కేటాయించాలన్నారు. ట్రబుల్ మాంగలర్స్ ను బైండోవర్ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు, వైఎస్ఆర్ కడప జిల్లా అదనపు ఎస్పీ సుదాకర్, డీఎస్పీలు పాల్గొన్నారు.



## జిల్లాలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి- డీఆర్ఓ సత్యనారాయణరావు

రాయచోటి గ్రామీణ, మే 22, ప్రభాతవార్త: జిల్లాలో ఈనెల 24 నుంచి జూన్ 3 వరకు ప్రశాంత వాతావరణంలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించాలని డీఆర్ఓ సత్యనారాయణరావు విద్యాశాఖాధికారులను ఆదేశించారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ మరియు పరీక్షా కేంద్రాలలో చేయాల్సి న ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశాల మేరకు బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 23 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 5338 మంది విద్యార్థులు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాయడం జరుగుతోందన్నారు. ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు పరీక్ష నిర్వహించాలన్నారు. 9.30 గంటల తరువాత వచ్చిన విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదన్నారు. పరీక్ష జరిగే రోజు కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులకు ముందసఉ్తగా వైద్యశిబిరం ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. అలాగే పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు

కడప వైద్యవిభాగం, మే 22, ప్రభాతవార్త:

కడప నగర శివార్లలోని మద్రాస్ రోడ్డు జేఎంజే కాలేజీ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ఈనెల 21 నుంచి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం 8 గంటలకు లక్ష్మీనారాయణ జపం, నరసింహా హోమం, సుదర్శన హోమం, లక్ష్మీ హోమం, పూర్ణాహుతి, కుష్మాండబలి, ఉత్స వ విగ్రహాలకు క్షీరాభిషేకం జరిగింది. సాయంత్రం శ్రీలక్ష్మీ నరసింహా సహస్ర నామావళి, లక్ష్మీ సహస్ర నామావళి దీక్ష హోమం తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఘనంగా నరసింహ స్వామి వారి జయంతి



## ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ... పోలీసుల మాక్ డ్రిల్




### వైభవంగా భువనగిరి పల్లెలో
## లక్ష్మీ నరసింహా స్వామి జయంతి

రాజంపేట అర్బన్, మే22 ప్రభాతవార్త

రాజంపేట మండలం జాతీయ రహదారి పక్కనే భువనగిరి పల్లె కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున లక్ష్మీనరసింహునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.స్నపన తిరు మంజన సేవ నిర్వహించారు. మంగళవారం రాత్రి జరగాల్సిన ధ్వజారోహణం తెల్లవారుజామున నిర్వహించారు. ధ్వజారోహణ పటాన్ని ,వస్త్రాన్ని ధూలేపాటి కృష్ణస్వామి, పురుషులతో , ఆలయ ధర్మకర్తలతో కలిసి ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామికి హారతి కర్పూరం టెంకాయ, హారతి కర్పూరలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, నామాల రాజశేఖర్, కంబాయి గారి, సుబ్బ నరసింహులు, మన్నేరు లక్ష్మి నరసయ్య, కొమ్మూరు సుబ్బనసయ్య , ఆలయ పురోహితులు, తదితరులు పాల్గొన్నారు.





## ఫలితాల రోజు అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు



రామాపురం, మే 22, ప్రభాతవార్త:
ఈనెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడుతున్న దృశ్య గ్రామాల్లో అల్లర్లు దౌర్జన్యాలు లాంటి చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగాధర్ బాబు హెచ్చరించారు. మండలంలోని సమస్యాత్మకమైన సుద్దమల్ల పంచాయతీ దూదేకులపల్లి కల్పనాయుని చెరువు గ్రామంలో బుధవారం రామాపురం ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు రోజున గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండాలని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఒక సారి రౌడీషీటర్‌గా పోలీసు స్టేషన్‌లో నమోదైతే జీవితాంతం తీసివేయడం జరిగిందని హెచ్చరించారు.

## జీవ వైవిధ్యాన్ని పరిరక్షించు పర్యావరణాన్ని కాపాడు..
## - అవార్డు గ్రహీత సూరం శ్రీదేవి



రామాపురం, మే 22, ప్రభాతవార్త:
జీవ వైవిద్యాన్ని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జీవ వైవిద్య పరిరక్షణ అవార్డు గ్రహీత సూరం శ్రీదేవి అన్నారు. ప్రపంచ జీవ వైవిద్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని వ్యవసాయానికి పనికి రాని బీడు బంజరు భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడకు జీవనాధారం మొక్కలే అని మొక్కలు లేనిదే మానవ జీవితం కడు దుర్భరమని మొక్కలు విరివిగా నాటడం వల్ల జీవకోటికి ప్రాణవాయువు పుష్కలంగా లభిస్తుందని భూమి మీద ఉండే చెడు వాయువులను మొక్కలు పీల్చి శుద్ధి చేయడంలో మొక్కలు ఎంతగానో సహాయపడతాయని ఆమె అన్నారు. మొక్కలు పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ వెంకటరామిరెడ్డి, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు



రామాపురం, మే 22, ప్రభాతవార్త:
మండలంలోని పంచాయతీ బండపల్లిలోని కంబరాయణగుట్టలో గోపగుడిపల్లి పంచాయతీలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉదయాన్నే గణపతిపూజ నిర్వహించారు. మహిళలు భక్తులు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు హాజరయ్యారు.

## పాతసంగటిపల్లెలో పోలీసులు నాకాబందీ



పెండ్లిమర్రి, మే 22, ప్రభాతవార్త: పెండ్లిమర్రి మండలం పాతసంగటిపల్లె ఫ్యాక్షన్ విలేజ్‌లో బుధవారం తెల్లవారుజామున కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కడప రూరల్ సీఐ నాగరాజు ఆదేశాల మేరకు పెండ్లిమర్రి ఎస్సై హరిప్రసాద్ పాతసంగటిపల్లెలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా గ్రామంలోని ట్రబుల్ మాంగలర్స్‌కు రౌడీషీటర్లకు వార్నింగ్ ఇవ్వడం జరిగింది. కౌంటింగ్ రోజు ఎవరూ ఇంటి నుంచి బయటకు రావద్దని బయటకు వచ్చి సంబరాలు చేసుకోవడం వంటివి నిషేధమన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి నడుచుకుంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూట్యూబ్ ఛానెళ్లకు విజ్ఞప్తి..



ప్రొద్దుటూరు క్రైం, మే 22, ప్రభాతవార్త:
రాజకీయ నాయకుల ప్రసంగాలను, ఇంటర్వ్యూలను క్రమబద్దీకరించి రాజకీయ నాయకుల మధ్య విబేధాలు సృష్టించే విధంగా వారి మాటలను ప్రసారం చేయవద్దు. అలా రెచ్చగొట్టే వ్యాక్యలను ప్రసారం చేస్తే ప్రచారం చేసిన యూ ట్యూబ్ ఛానెల్ వారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు యూట్యూబ్ చానెళ్ల వారికి కౌన్సెలింగ్ చేసి పంపించారు.

## త్రాగునీరు సురక్షితమైతే మనం సురక్షితం:డాక్టర్ రమేష్‌రెడ్డి




పీలేరు, మే 22 ప్రభాతవార్తః ప్రతికూల వాతావరణం దశ్యా మనిషికి వ్యాధులు లేని జీవితం కావాలంటే సురక్షితమైన నీరు , వేడి ఆహారంతోనే సాధ్యమని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గాండ్లపల్లె గ్రామంలో ప్రజలకు సురక్షిత నీరు- ఆరోగ్యానికి మేలు అనే అంశంపై డాక్టర్ వారి బందంతో అవగాహనకల్పించారు. ప్రతికూల వాతావరణ మార్పు దశ్యా అధిక వర్షాలకు నీళ్ల విరేచనాలు కలరా, టైఫాయిడ్, పచ్చకామెర్లు, జిగత విరేచనాలు, పోలియో తదితర అంటువ్యాధులు చుట్టుముట్టే అవకాశం ఉందని వ్యాదుల నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే నీటిని కాచి వడగట్టి చల్లార్చిన నీటిని, శాస్త్రీయ పద్దతిలో క్లోరినేషన్ విధానంతో శుద్ధిచేసిన నీటిని తాగాలన్నారు. ఈకార్యక్రమంలో కొండయ్య, రేణుక, వెంకటరత్నం, రాజేశ్వరి, సుధ, ఆశ , అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా చిన్నక్కమ్మ , పెద్దక్కమ్మ జాతర

కేవి.పల్లె, మే 22 ప్రభాతవార్తః
మండలంలోని నూతనకాలువ గ్రామంలో వెలసిన శ్రీచిన్నక్కమ్మ , పెద్దక్కమ్మ జాతర బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈసందర్భంగా అమ్మవార్లను వివిధ రకాల పుష్పాల తోఅలంకరించారు. పూజారి వెంకటరమణ అర్చకులు విజయకుమార్ స్వామి అమ్మవారికి అభిషేకాలు,అర్చనలు జరిపి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. రాత్రి చక్కగా అలంకరించినచాందినీ బండ్లు అమ్మవారినిఆలయ ప్రదర్శనగా మేళతాళాల మధ్య బాణా సంచా పేల్చుతూ వేడుకలతో జాతర జరిగింది.



## నేడే చీనేపల్లెలో చిన్నయల్లమ్మ పెద్ద యల్లమ్మల తిరుణాల

కేవి.పల్లె, మే 22 ప్రభాతవార్తః మండలంలోని యం.వి.పల్లె పంచాయతీ చీనేపల్లెలో వెలసిన చిన్నయల్లమ్మ, పెద్ద యల్లమ్మ తిరునాల గురు, శుక్రవారాలలో అత్యంత వైభవంగా నిర్వహించబడునని అర్చకులు విజయకుమార్ తెలిపారు. గురువారం అమ్మవార్లకు విశేష అలంకరణలు జరిపి విశేష పూజలు నిర్వహించడంజరుగుతుందన్నారు. అమ్మవారికి బోణాలు సమర్పించడం జరుగుతుందన్నారు. శుక్రవారం చాందినీ బండ్లు, అమ్మవారికి పొంగళ్లు సమర్పించడం జరుగుతుందన్నారు.
భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### జిల్లా పంచాయతీల అభివద్ది సలహామండలి సభ్యులు హబీబ్‌బాషా

పీలేరు, మే 22 ప్రభాతవార్తః పెద్దిరెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డికి పీలేరు వైసీపీ యువనాయకులు అన్నమయ్యజిల్లా పంచాయతీల అభివద్ది సలహామండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా హబీబ్‌బాషా మాట్లాడుతూ పీలేరు,కేవి.పల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి కుటుంబంలో తనదైన శైలిలో రాజకీయ నైపుణ్యతను అందిపుచ్చుకుంటున్నారన్నారు. వీరికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు వార్డు సభ్యులు ఆబిద్, ఏఎంసీ డైరెక్టర్ మునీర్, జెట్టి మణి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసమే కార్డన్‌సెర్చ్



వేంపల్లె, మే 22, ప్రభాతవార్త ః
సమస్యాత్మక గ్రామాల్లో ప్రజల భద్రత కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహించినట్లు వేంపల్లె సీఐ చాంద్‌బాషా వెల్లడించారు. బుధవారం మండలంలోని రామిరెడ్డిపల్లె, కత్తులూరు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగినవ్యక్తులపై నిఘా ఉందని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్తవ్యక్తులు తిరిగితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

## అడల్ట్ వ్యాక్సిన్‌ను పూర్తి చేయాలి



వేంపల్లె, మే 22, ప్రభాతవార్త ః
ఆయా సచివాలయాల పరిధిలో నిర్దేశించిన అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ ఎ.ఉమామహేశ్వరరావు ఆదేశించారు. బుధవారం వేంపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయం, పాత గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు స్వాతిసాయి, సీహెచ్‌వోలు మునిరెడ్డి, వెంకటరత్నం, సూపర్‌వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదుపై సర్వే



వేంపల్లె, మే 22, ప్రభాతవార్త ః
సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదు కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు భవిత దివ్యాంగ కేంద్రం ఐఈఆర్టీ యశోద తెలిపారు. బుధవారం మండలంలోని ఆయా అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, ఆశా కార్యకర్తలను సంప్రదించి వివరాలు సేకరించారు. మే 1 నుండి జూన్ 9 వరకు దాదాపు 40రోజుల పాటు దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదుపై సర్వే కొనసాగుతుందని ఎంఈవో1 జాఫర్ సాదక్ తెలిపారు. కొందరు అవగాహనాలేమితో దివ్యాంగ పిల్లలను ఇంటి వద్దనే ఉంచుకుంటున్నారని, వారిని గుర్తించి సమగ్రశిక్ష ద్వారా అందుతున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించాలని ఎంఈవో2 స్టాలిన్‌ఐజాక్ తెలిపారు. భవిత దివ్యాంగుల కేంద్రం ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ సుజాత, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల మానసిక చైతన్యమే భవిత లక్ష్యం
## - ఐఈఆర్‌పీ శ్రావణి



తంబళ్లపల్లె, మే 22, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండల కేంద్రంలోని దివ్యాంగుల నిలయం భవిత కేంద్రం ద్వారా దివ్యాంగుల మానసిక చైతన్యం పొందడానికే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఐఆర్‌ఈపీ శ్రావణి తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రకాష్‌రెడ్డి, సహిత జిల్లా విద్యా కోఆర్డినేటర్ జనార్ధన్ ఆదేవాల మేరకు ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడుల సూచనల మేరకు మండలంలో దివ్యాంగుల గుర్తింపు సర్వే ముమ్మరం చేసినట్లు ఐఈఆర్‌పీ ద్రావణి తెలిపారు. వారం రోజులుగా మండలంలోని కోటకొండ, కోటకొండ ఎగువ సఉగాలి తాండా, కుక్కరాజుపల్లి, గోపిదిన్నె, కొటాల, ఆర్ఎన్.తాండా, జుంజురపెంట పంచాయతీలలో దివ్యాంగ పిల్లలను గుర్తించి వారికి ఇతర విద్యార్థుల తరహాలో విద్యాభ్యాసం పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో ఇప్పటి వరకు 8 మంది దివ్యాంగ పిల్లలను గుర్తించినట్లు చెప్పారు. మండలం మొత్తం పూర్తిస్థాయిలో సర్వే జరిపి దివ్యాంగ పిల్లలను గుర్తించి స్థానిక భవిత కేంద్రంలో వారికి మానసిక చైతన్యంతో పాటు విద్యాభ్యాసం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆమె వెంట స్థానిక భవిత కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంతో రైతులకు మహర్ధశ
## - ఏపీడీ మధుబాబు



తంబళ్లపల్లె, మే 22, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలంలోని రైతులకు ఉపాధి హామీ పథకం పనుల ద్వారా రాబోయే రోజుల్లో మహర్ధశ పట్టనున్నట్లు ఉపాధి హామీ ఏపీ డీ మధుబాబు తెలిపారు. బుధవారం ఆయన ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో జరిపిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని పాడి రైతుల సంక్షేమం కోసం పశుగ్రాసం నాటుకోవడానికి అదే విధంగా రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ నీటితో పండ్ల తోటల పెంపకానికి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు లబ్ధి పొందేలా క్షేత్ర సహాకులు అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని 21 పంచాయతీలలో వంద మంది రైతులు తక్కువ లేకుండా ఈ పథకంపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని చూసే ఎంత మంది రైతులకైనా అవకాశం కల్పిస్తామని ఈ వేసవిలో పశుగ్రాసం లేక ఇబ్బందులు పడిన రైతులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి నుంచే క్షేత్ర సహాయకులు గ్రామాల్లో రైతులకు ఈ రెండు పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారి ఆర్థిక పురోభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, ఇంజినీరు రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణ, శంకర, నాగార్జున, శేఖరమ్మ, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా అంకాళమ్మ అమ్మవారికి విశేష పూజలు

కలికిరి, మే 22, ప్రభాతవార్త: మండలంలోని మర్రేవాండ్లపల్లె గ్రామంలో ఆలయ ధర్మకర్త సంకు రవికుమార్ ఆధ్వర్యంలో అంకాళమ్మ అమ్మవారి జాతర ఘనంగా జరిగింది. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో అలంకరించారు. బుధవారం గ్రామంలోని పురవీధుల్లో అమ్మవారిని పుష్పపల్లకిలో ఊరేగించడంతో గ్రామస్థులు అంకాళమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దీంతో అమ్మవారి జాతర వైభవంగా జరిగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి గ్రామస్థులే కాకుండా వివిధ మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారికి పూజలు చేశారు.

## గజ్జలవాండ్లపల్లెలో పారిశుద్ధ్య చర్యలు



కలికిరి, మే 22, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ గజ్జలవాండ్లపల్లె గ్రామంలో బుధవారం ఎంపీడీవో రామకృష్ణయ్య ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని డ్రైనేజీ కాలువలు, మంచినీటి ట్యాంక్‌లు శుభ్రం చేయించడం జరిగింది. అనంతరం పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలు అంటువ్యాధుల భారిన పడకుండా చైతన్యపరిచారు.

## వేరుశనగ విత్తనాల కోసం ఆర్‌బీకేలలో నమోదు చేసుకోవాలి
## - వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి

కలికిరి, మే 22, ప్రభాతవార్త: మండలంలోని పంచాయతీలలో వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు పంచాయతీల్లోని ఆర్‌బీకేలలో పేర్లు నమోదు చేసుకోవాలని కలికిరి మండలం వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి తెలిపారు. కలికిరి మండలానికి ప్రభుత్వం నుంచి నారాయణి రకం 1340 క్వింటాళ్లు రావడం జరిగిందన్నారు. 30 కేజీల బస్తా రూ.1740, అలాగే టీసీజీఎస్ రకం 1694 క్వింటాళ్లు రాగా 30 కేజీల బస్తా రూ.1710 ధర ఉందన్నారు. అదే విధంగా జనుములు వంద క్వింటాళ్లు వచ్చాయని 10 కేజీల బస్తా రూ.440 అన్నారు. జీలుగు 30 క్వింటాళ్లు రాగా 10 కేజీల బస్తా రూ.440 ధర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కావాల్సిన రైతులు ఆర్‌బీకేలలో పేర్లు నమోదు చేసుకుంటే త్వరలో వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకకు అనుగుణంగా పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయాధికారిణి పేర్కొన్నారు.

## అంతర్జాతీయ జీవ వైవిద్య దినోత్సవం

పీలేరు, మే 22 ప్రభాతవార్తః
అంతర్జాతీయ జీవ వైవిద్య దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాల్మీకిపురం గాంధీ బస్టాండు ప్రాంతంలోనిప్రజలకు కరపత్రాలు పంచిపెట్టి వారికి జీవ వైవిద్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జన విజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ మనజీవనశైలిలో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోయిందన్నారు. దీంతో జీవో వైవిద్యం దెబ్బ తింటోందన్నారు. జీవ వైవిద్య ప్రాంతాల్లో భాతరదేశంఒకటని గతంలో మన దేశంలో 77 వేల జంతు జాతులు ఉండేవని వాటిలో చాలా జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయన్నారు. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికిపైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు విలుప్తమైపోయాయన్నారు. మనం ప్రకతిని అవసరానికి మించి వాడటంగానీ, వనరుల్ని దుర్వినియోగం చేయడం కానీ వదిలివేయాలన్నారు. మనిషి జీవనశైలిని ప్రకతికి అనుగుణంగా మార్చుకోవాలని రసాయనాల వాడకం తగ్గించి జంతువుల్ని మొక్కల్ని పరిరక్షించుకుని జీవి వైవిద్యతను కాపాడుకోవాలన్నారు.



## మంత్రి పెద్దిరెడ్డికి ముందస్తు విజయోత్సవ శుభాకాంక్షలు



పీలేరు, మే 22 ప్రభాతవార్తః పీలేరు వైకాపా యువనాయకులు జిల్లా పంచాయతీరాజ్ అభివద్ది మండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి ముందస్తు విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన తిరుపతిలోని మంత్రినివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా హబీబ్‌బాషా మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గం నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరో మారు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించి చరిత్ర తిరగరాయనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు ఆబిద్, ఏఎంసీ డైరెక్టర్ మునీర్, మణి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 9న తొగటవీర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



ప్రొద్దుటూరు అర్బన్, మే 22, ప్రభాతవార్త:

పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన తొగటవీర క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించనున్నట్లుతొగటవీర క్షత్రియ ఉద్యోగులు, వృత్తి నిపుణుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు ఈడెం లక్ష్మినారాయణ తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ప్రతిభా పురస్కారాలకుసంబంధించిన ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తొగటవీర క్షత్రియ విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత 8ఏళ్లుగాఅందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు సాధించిన తొగట విద్యార్థులు ఈ పురస్కారాలకుఅర్హులన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 5000, ద్వితీయ బహుమతిగా3000, తృతీయ బహుమతిగా 2000 అందిస్తామని వివరించారు. ధరఖాస్తులకుచివరితేది జూన్ 2 అని మరిన్ని వివరాలకు వసంతపేటలోని తమ కార్యాలయంలో కానీ, 73960 96039 నెంబర్‌ను కానీ సంప్రదించాలని కోరారు. జూన్ 9వ తేదినప్రతిభా పురస్కారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు గోవిందు, రామమునయ్య, పల్లా శివనాగయ్య, బొలిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వెల్లాలలో వైభవంగా శ్రీలక్ష్మీనరశింహ్మస్వామి జయంతి



రాజుపాళెం,మే22,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో బుధవారం బ్రహ్మోత్సవాలలో బాగంగా హనుమంతోత్సవం ఘనంగా నిర్వహించటంతో పాటు శ్రీలక్ష్మీనరశింహ్మస్వామి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించి పల్లకీ సేవ నిర్వహించారు. ఈకార్యక్రమం ఆలయ కమిటి చేర్మేన్ జగధీశ్వరరెడ్డి,ఇఓ నరసయ్యల ఆద్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గోని పూజలు నిర్వహించారు.పుణ్యక్షేత్రంలోని మాడవీధుల్లో ఉత్సవ ఊరేగింపులు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈకార్యక్రమంలో కమటి సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

### సీనియర్ ఎలక్ట్రీషియన్ సుందరరావు మృతి బాధాకరం
### :సుందర్‌రావు భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎలక్ట్రీషియన్ కమిటి సభ్యులు



బద్వేలు అర్బన్, మే 22 (ప్రభాతవార్త) :

బద్వేలు పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు ఎలక్ట్రికల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సింధే సుందరరావు మృతి బాధాకరమని అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు ,సెక్రటరీ కూరాకు వెంకటసుబ్బయ్య,

ట్రెజరర్ చంద్రతో పాటు పలువురు కమిటి సభ్యులు అన్నారు. సీనియర్ ఎలక్ట్రీషియన్ సుందరరావు గత కొంతకాలంగాఅనారోగ్యంతో ఉంటూ కడప స్విమ్స్‌లో వైద్య చికిత్సలు పొందుతూ మృతిచెందడం బాధాకరమన్నారు. 50 సంవత్సరాలుగాబద్వేలు ప్రాంతంలో ఎలక్ట్రీషియన్ పనిచేస్తూ తన వృత్తిలో ఎక్కడ కూడా ఇంటియజమానులను ఇబ్బందులకు గురికాకుండాఎలక్ట్రీషియన్ పనిచేస్తూ బద్వేలు ప్రాంత ప్రజల మన్ననలను పొందిన సుందరరావు మృతి పలువురిని కలవరపాటుకు గురిచేసింది. విషయం తెలుసుకున్న పలువురు శ్రీ చైతన్య ప్రైవేటు ఎలక్ట్రికల్ అసోసియేషన్ కమిటి సభ్యులు వారి కుటుంబాన్ని

పరామర్శించి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. మంచితనానికి మారుపేరుగా ఉంటూ అందరిలో ప్రేమ ఆప్యాయతనుసంపాదించుకున్న ఆయన మృతి బాధాకరమన్నారు. సుందరరావు మృతిపట్ల రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ప్రైవేటు ఎలక్ట్రికల్అసోసియేషన్ కమిటి సభ్యులందరూ ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు.

## రైలు పట్టాలపై పడి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

- రెండు కాళ్ల తెగి తీవ్ర రాక్తస్రావం- హుటాహుటిన రిమ్స్‌కు తరలింపు
- చికిత్స పొందుతూ మృతి



కమలాపురం, మే 22, ప్రభాతవార్త: రైలు పట్టాలపై పడుకొని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కమలాపురం రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. మృతుడు పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన మల్లికార్జున(17)గా గుర్తించారు. మృతుడు కడపలోని ఓ ప్రైవేటు కాలేజీలో బీటెక్ చదువుకకుంటున్నాడు. మృతుడి తల్లిదండ్రులు రజకులు. గతేడాది పురుగుల మందు తాగి దోబీఘాట్‌లో బలవన్మరణం చెందాడు. తల్లిదండ్రుల మృతితో వల్లూరు మండలం తప్పెట్లలోని బంధువుల ఇంట్లో ఉంటు మల్లికార్జున చదువుకుంటున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రైతులకు టివియస్ స్కూటర్‌లు బహుమతులు




రాజుపాళెం,మే22,ప్రభాతవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం కోరమాండల్ గ్రోమోర్ కంపెనీ వారు రైతువినియోగదారులకు లక్కీడిప్ ద్వారా బహుమతుల గెలుసుకున్న రైతులకు టివియస్ ఎక్స్ యల్ మోపెడ్ వాహనాలను అందించారు.శ్రీరంగస్వామి ఎరువుల దుకాణం ఆద్వర్యంలో గ్రామంలోని ప్రదాన కూడలిలో గ్రోమోర్ రైతుల సంబరాలు ఈకార్యక్రమంను నిర్వహించి గెలుపొందిన ముగ్గురు రైతులకు బహుమతులు అందించారు.ఈవాహనాలు వ్యవసాయంనకు రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని కంపెనీ ప్రతినిదులు తెలిపారు.ఈకార్యక్రమంలో జోనల్ మేనేజర్ యల్.వి.రమణారెడ్డి,సీనియర్ ఆగ్రోనిస్టు నర్సిరెడ్డి,మార్కెటింగ్ అధికారి లింగారెడ్డి,మల్లికార్జున,సుధాకర్‌రెడ్డి,రంగారెడ్డి రైతులు తదితరులు పాల్గోన్నారు.

## చిట్వేలి ఉన్నత పాఠశాల పీఎం శ్రీ హైస్కూలుగా పదోన్నతి
### - ఈ ఏడాది ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ తరగతులు



చిట్వేలి, మే 22, ప్రభాతవార్త:

చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ హైస్కూలుగా పదోన్నతి పొందిందని ఈ ఏడాది నుంచి జూనియర్ కళాశాల తరగతులను ప్రారంభిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు పి.పురుషోత్తంరెడ్డి తెలిపారు. బుధవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యాయామ తనిఖీ అధికారి భానుమూర్తి రాజుతో కలిసి కళాశాల ప్రారంభ కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కళాశాల ప్రారంభానికి కావాల్సిన పూర్తి అనుమతులు జిల్లా విద్యాశాఖ నుంచి లభించాయన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మండల ప్రజలకు ఇది ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లలేక వ్యయ ప్రయాసలతో ఇబ్బంది పడుతూ మధ్యలోనే చదువులు ఆపుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరానికి గాను ఎంపీసీ, సీఈసీ గ్రూపులలో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, ప్రతి గ్రూపులో 40 అడ్మిషన్లు ఉంటాయని ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, డి.శ్రీనివాసులు, టి.విశ్వనాథం, పి.చంద్రయ్య, బి.దుర్గరాజు, శివనారాయణ, ఎస్.కిరణ్‌కుమార్ రాజు, సీహెచ్‌ఎస్ ప్రతినిధి గాడీ ఇంతియాజ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మ సేవలో రఘురామిరెడ్డి దంపతులు,



మైదుకూరు మే 22, ప్రభాతవార్త :

మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆయన సతీమణి ప్రభావతమ్మలు బుధవారం ఉదయం విజయవాడ ఇంద్రకిలాద్రిపై దుర్గమ్మ సేవలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయాన్ని సందర్శించారు.ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహంచారు.అనంతరం ఆలయ పండితులు రఘురామిరెడ్డి,ప్రభావతమ్మ దంపతులకు ఆశీర్వచనాలు అందించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ రోజు అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు.ఆయన వెంట కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రానాథ్‌రెడ్డి,సంబటూరు ప్రసాద్‌రెడ్డిలు ఉన్నారు.

## జూన్ 6వతేది వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది,

మైదుకూరు డిఎస్పి టి.వెంకటేసులు,

మైదుకూరు మే 22, ప్రభాతవార్త : 2024 సార్వత్రిక ఎన్నికల కోడ్ జూన్ 6వతేది వరకు అమలులో ఉంటుందని మైదుకూరు డిఎస్పి టి.వెంకటేసులు అన్నారు.జిల్లా ఎస్పి సిద్దార్ద్ కౌశల్ ఆదేశాల మేరకు బుధవారం మైదుకూరు అర్బన్‌పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పలు రాజకీయపార్టీల నాయకులు,కార్యకర్తల సమావేశంలో డిఎస్పి పాల్గోన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు 4వతేది జరుగు ఎన్నికల ఫలితాల రోజున ఎటువంటి సాంఘీక కార్యకలాపాలు కానీ,హింసాత్మక ఘటనలకు గానీ పాల్పడినట్లయితే అటువంటి వారిపైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా పట్టణంలో ఎవరు కూడా నలుగురికి మించి గుమికూడి ఉండరాదని,ఎన్నికల కౌంటింగ్ రోజున గ్రామాల నుండి రాజకీయ పార్టీల కార్యకర్తలు కానీ,ఇతర వ్యక్తులు కానీ మైదుకూరుకు రాకూడదని అన్నారు.30పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కౌంటింగ్ రోజున ఎటువంటి బాణసంచా లేక టపాసులు కాల్చడం నిషేదించడమైనదన్నారు.అన్ని రాజకీయపార్టీల నాయకులు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేటటువంటి చర్యలకు పాల్పడకూడదని అట్లు చేసిన వారిపైన రౌడీషీట్ తెరవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మైదుకూరు అర్బన్ ఇన్‌స్పెక్టర్ ఎపి.మస్తాన్,రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి,ఎస్సై ఘణ మద్దులేటి మరియ ఎఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

## మండల స్థాయిలో దివ్యాంగుల పిల్లల నమోదు,

మైదుకూరు మే 22, ప్రభాతవార్త

: మైదుకూరు మండల స్థాయిలో దివ్యాంగులైన పిల్లల నమోదు ప్రక్రియ సర్వే కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమం విద్యాశాఖాధికారులు ఎం.పద్మలత, నరహరిశర్మల ఆదేశాల మేరకు

జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో భవిత కేంద్రం ఐయిఆర్పిడబ్ల్యు జి.ఆదిలక్ష్మి,ఎన్.రత్నకుమార్‌లు మండల స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నమోదు పక్రియ కార్యక్రమం మే 1వతేది నుండి జూన్9వతేదివరకుజరుగుతుందనిఐఆర్పిడబ్యూ రత్నకుమార్ తెలిపారు.మండలంలో ఎవరైనా దివ్యాంగుల పిల్లలు ఉంటే 9618436278,7997404349 అను నెంబర్లకు పోన్ చెయవలసినదిగా కోరారు.

## గొప్ప సంఘ సంస్కర్త రాజరామమోహన్ రాయ్



ప్రొద్దుటూరు, మే 22, ప్రభాతవార్త

పౌర గ్రంధాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌నందు బుధవారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో 29మంది విధ్యార్థులు హాజరయ్యారని గ్రంధాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తెలిపారు. ముఖ్య అతిధిగాపాల్గొన్న రచయిత జింకా సుబ్రమణ్యం సంఘ సంస్కర్త రాజరామమోహన్ రాయ్ జయంతి సంధర్బంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ రాజరామమోహన్ రాయ్ బాల్య వివాహాలను, సతీసహగమణాన్ని వ్యతిరేకించి రూపు మాపిన గొప్ప వ్యక్తియే కాదు మహాశక్తియని ఆయన మానవజాతికి అవసరమైన అన్ని రంగాలలోనూ పరిశీలనజరిపి వివిధ వినూత్న సంస్కార భావాలను అందించిన మేధావి అన్నారు. విశ్రాంత వైమానిక దళ ఏఈ వెంకటకొండయ్య విద్యార్థులకు గ్రామర్‌ను బోధించారు. ఉపాధ్యాయురాలునిర్మల జ్యోతి విద్యార్థులకు మహాభారతంలో చిన్న కథలను వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది చెంద్రాయుడు, సారమ్మలు పాల్గొన్నారు.


# వైభవంగా శ్రీవారి దశమి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

### :జూన్ 10 నుంచి 15వ తేది వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు

బద్వేలు అర్బన్ ,మే 22 ప్రభాతవార్త : బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవిభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం దశమవార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 10వ తేది నుంచి 15వ తేదివరకు అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ ఈవోశివయ్య, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజూన్ 10వ తేది సోమవారం నుంచి15వ తేది శనివారంవరకు ఆరురోజులపాటు దేవాలయం దశమవార్షిక బ్రహ్మోత్సవాలనువైభవంగా నిర్వహించేందుకు ముందస్తుగా అన్నిరకాల ఏర్పాట్లను నిర్వహించడం జరుగుతుందన్నారు.15వ తేది సోమవారంఉదయం 9 గంటల నుంచి నవకళశ స్నపనం అభిషేకం, సాయంకాలం విశ్వకేశారాధన, పుణ్యాహావచనం, రక్షాబంధనం, మృత్యుంగ్రహం, అంకురార్పణం, వాస్తుహోమం, మంగళవారం ధ్వజారోహనం,కుంభ ప్రతిష్ట, అగ్నిప్రతిష్ట, నిత్యహోమంఉత్సవబలి, సాయంకాలం శేషవాహనంపై శ్రీవారు భక్తులకు దర్శనమిస్తారు. బుధవారం ఉదయం చతుస్థానార్చనమూలమూర్తి హోమం, ఉత్సవబలి, సాయంత్రం స్వామివారికి ఎదుర్కోల కార్యక్రమం కలదు. గురువారం మూలమూర్తి హోమంఅనంతరం ఉదయం10 గంటలకు స్వామివారికి శ్రీవారికి కళ్యాణ మహోత్సవం కలదు. అనంతరం సాయంత్రంభక్తులకు స్వామివారు హనుమంతవాహన ంపై దర్శనమిస్తారు. శుక్రవారం ఉదయం చతుస్థానార్చన మూలమూర్తిహోమం,ఉత్సవబలి, సాయంకాలం గరుడవాహన సేవలో స్వామివారు భక్తులకు పురవీధులలో దర్శనమివ్వనున్నారు. శనివారం బ్రహ్మోత్సవాలముగింపు సందర్భంగా పూర్ణాహుతి, అలాగే సాయంత్రం ద్వజారోహణం,అనంతరం స్వామివారికి కన్నుల పండువగాపుష్పయాగం కార్యక్రమాన్నినిర్వహించడం జరుగుతుం దన్నారు. కావున బద్వేలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ స్వామివారి దశమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరారు.

### స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

: శ్రీదేవి,భూదేవిసమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం దశమవార్షిక బ్రహ్మోత్సవాలలో బద్వేలు ప్రాంత ప్రజలందరూ విరివిగా పాల్గొని జరగబోయే కార్యక్రమాలను జయప్రదం చేయాలి.కోరిన కోర్కెలు తీర్చే శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసేభక్తులకు ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లు చేయడంజరుగుతుంది. కావున భక్తులందరూ విరివిగా పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలలో తిలకించగలరు



### బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి,ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్

జూన్ 10 నుంచి 15వ తేది వరకు స్వామివారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు : మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు రోడ్డులోవెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుంది. బద్వేలు ప్రాంతప్రజలందరూస్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని జయప్రదంచేయాలి.స్వామివారి బ్రహ్మోత్సవాలను వేదపండితుల ఆధ్వర్యంలో ఈ సంవత్సరం అత్యంతవైభవోపేతంగాశాస్త్రోకంగా చేపట్టడంజరుగుతుంది. కావున భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. భక్తులు స్వామివారినిదర్శించుకునేందుకు అవసరమైనఏరా ఏట్లనుముందస్తుగా చేపడతున్నాం.





## వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు ప్రారంభం మే 23న స్వర్ణరథోత్సవం



తిరుపతి, 2024 మే 22: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మే 23న ఉదయం ఉదయం 7.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది.వసంత ఋతువులో మేషరాశిలో సూర్యుడు ఎక్కువ ప్రకాశవంతంగా ఉంటాడు. సూర్యకిరణాల వేడి వల్ల జీవులకు వ్యాధి బాధలు కలుగుతాయి. లోకమాత అయిన శ్రీ పద్మావతి అమ్మవారిని వసంతోత్సవాల ద్వారా ఆరాధించడం వల్ల శారీరక, మానసిక తాపాలు తొలగుతాయి.వైభవంగా స్నపనతిరుమంజనంవసంతోత్సవాల్లోభాగంగా ఉదయం సుప్రభాతంతోఅమ్మవారినిమేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు అమ్మవారి ఉత్సవర్లను ఆలయం నుండి శుక్రవారపు తోటకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. 2.30 గంటల నుండి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించనున్నారు.ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, ఆలయ అర్చకులు శ్రీ బాబుస్వామి, సూపరింటెండెంట్ శ్రీ శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గణేష్, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా
## శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



అనంతరం చెక్కభజన బృందం వారిచే చెక్క భజన కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవ కమిటీ ఛైర్మన్ వేముల హరిప్రసాద్, వైస్ ఛైర్మన్ వేటూరి గంగులు, వేముల గిరిప్రసాద్, జనరల్ సెక్రటరీ గొడుగునూరు నరసింహులు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ నర్సింగాల సునీల్‌కుమార్, జరిపేట మహాలక్ష్మి తదితరులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు స్వామి కల్యాణం వేద పండితులచే జరిపిస్తున్నామని తెలిపారు. బ్రహ్మశ్రీ నైషధం ప్రతాప్ శర్మ కుమారుడు నషధంరెడ్డి నరేష్ చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 21వ తేదీ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని 21వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, తదితర పూజా కార్యక్రమాలు అలాగే 23 స్వామి వారికి కల్యాణం జరుగుతుందన్నారు.

# జగన్ పాలనీలో అనారోగ్యశ్రీ

వేంపల్లె, మే 22, ప్రభాతవార్త ః



సీఎం జగన్ పాలనలో పేదలకు మేలు చేకూర్చే ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీ పథకంగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ మానసపుత్రిక అన్నారు. పేదలకు కూడా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సదుద్దేశంతో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసిందన్నారు. ఎంతోమంది వైద్యసేవలు పొంది పునర్జన్మ పొందారని తెలిపారు. దురదృష్టవశాత్తు సీఎం జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ పథకం సజావుగా సాగడం లేదన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి పెండింగ్ బకాయిలను వెంటనే నెట్‌వర్క్ ఆసుపత్రులకు విడుదల చేసి సేవలు నిలిచిపోకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్షికోత్సవ వేడుకలు
## :వైభవంగా సీతారాముల కళ్యాణం :విశేష సంఖ్యలో హాజరైన భక్తులు

బద్వేలు అర్బన్ ,మే 22 ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డు, కుమ్మరకొట్టాల వద్దవెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ప్రథమవార్షికోత్సవ వేడుకలను బుధవారం ఆలయ కమిటి సభ్యులు లక్షుమయ్య,గురునాథ్,శివ,సురేష్,కె.సుబ్బరాయుడు, జి.సురేష్, పి.సురేంద్ర, గురు ప్రశాంత్‌తో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలోతెల్లవారుజామునే శ్రీ సీతారామచంద్రస్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు.స్వామివారినిదర్శించుకునేందుకు విశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చి కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారినిదర్శించుకునేందుకు వచ్చిన పలువురు భక్తులకు గొడ్లవీటిగుర్రప్ప సతీమణి మహాలక్షుమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రాల వద్దప్రత్యేక మేళతాలాలలో నిర్వహించి అనంతరం కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గొడ్లవీటిలక్షుమ్మ,సరస్వతి, మంజుల,నాగలక్ష్మి,గురులక్ష్మి,సుభాషిణి, మస్తానమ్మ, స్వాతి,గురువంశిక, వేదపండితులుశివ స్వామి, మురళిస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ముందు అందరూ సమానులే

## - ఎన్నికల నిబంధనను అతిక్రమిస్తే కఠినచర్యలు
## - రాయచోటి డీఎస్పీ రామచంద్రారావు



గాలివీడు, మే 1(ప్రభాతవార్త):

చట్టానికి అందరూ సమానులేనని ధనిక పేద అనే తారతమ్యం ఉండదని దానికి అందరూ లోబడే నడుచుకోవాలని రాయచోటి డీఎస్పీ రామచంద్రారావు పేర్కొన్నారు. ఆయన బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరిగిన సాధారణ ఎన్నికలలో అందరి సహకారంతో మండలంలో సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకున్నారని అలాగే జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజు వరకు కూడా అందరూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని గ్రామాల్లో పార్టీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే వ్యవహారాలు చేయరాదని హెచ్చరించారు. కక్షలకు కార్పన్యాలకు వెళితే మీ జీవితాలు ప్రమాదంలో పడతాయని తెలిపారు. ఎవరు కూడా ప్రజలను రెచ్చగొట్టే వాక్యలు చేయకూడదని తెలిపారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి గలాటాలకు వెళితే అలాంటి వారిపై కఠినమైన నిబంధనలను అమలు చేయవలసిన పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు. ఇంటి పెద్దలు చేసే తప్పిదాలకు చదువుకుంటున్న వారి పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని హెచ్చరించారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ రోజు ఎవరూ కూడా కౌంటింగ్ కేంద్రాలకు రావద్దని అక్కడ 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అన్ని పార్టీల నాయకులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎవరు గెలిచినా అందరూ కలిసికట్టుగా మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి సహకరించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సీఐ జీవనగంగాధరబాబు, స్థానిక ఎస్ఐ వెంకటప్రసాద్, ఏఎస్ఐ అంజిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులు మాక్ డ్రిల్



రైల్వే కోడూరు మే 22 ప్రభాతవార్త...

రైల్వే కోడూరు పట్టణంలో పోలీసులు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి చైతన్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని స్థానిక పట్టణంలోని టోల్గేట్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి చైతన్య మాట్లాడుతూ రేపు నెల 4న ఫలితాలు సందర్భంగా ఎవరైనా అల్లర్లు చేపడితే పూర్తిస్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల ఆధీనంలో పరిపాలన ఉంటుందని అన్నారు. ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లు సురేందర్ నాథ్ రెడ్డి, టి బాబు, ఎస్ఐలు డాక్టర్ నాయక్ తో పాటు పోలీసు ఫోర్సు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై అవగాహన ఉండాలి: ఉప సర్పంచ్ శివ సాయి.




రైల్వే కోడూరు మే 22 ప్రభాతవార్త...

రైల్వే కోడూరు మండలంలో ప్లాస్టిక్ కవర్ల వాడుతున్న పానీ పూరి తోపుడుబండ్ల వ్యాపారాలు తదితరు వాటిపై నిషేధాన్ని కొనసాగించాలని రైల్వే కోడూరు ఉప సర్పంచి తోట శివ సాయి అన్నారు. ఈ సందర్భంగా ఈవో అధ్యక్షతన వ్యాపారస్తులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించాలని వారు తెలిపారు ముఖ్యంగా పానీ పూరి తోపుడుబండ్ల వారికి ప్రత్యేక జంబో బ్యాగులను అందజేస్తున్నామని వాటి ద్వారా ప్రత్యేకంగా సంబంధిత వేస్టేజ్ ని కవర్లలో ఉంచాలని అలా లేని పక్షంలో పంచాయతీ వారు కఠిన నిర్ణయాలు తీసుకుంటారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను ఆచరించి పంచాయతీని ఆదర్శవంతంగా చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బుడిగి శివయ్య, శానిటైజర్ ఇన్స్పెక్టర్ నౌసద్ అలీ, బిల్లు కలెక్టర్లు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహా స్వామి వారి జయంతి




ప్రొద్దుటూరు అర్బన్, మే 22, ప్రభాతవార్త:

శ్రీ మహావిష్ణువుల వారి అవతారాలలో ఒకటైన నరసింహస్వామి వారి జయంతి సంధర్భంగా బుధవారం ప్రొద్దుటూరు మండల,పట్టణ పరిధిలోని ఆలయాలలో విశేశ కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలోని నృసింహ స్వామి వారి ఆలయంలో పట్టణంలోనిసినీహబ్ సమీపంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి ఆలయంలో, వైఎంఆర్ కాలనీలోని సుదర్శన నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారికిసుంగధ ద్రవ్యములచేత మరియు పంచామృతముల చేత అభిషేకములు, కలశస్థాపన, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విగ్వరణం, శ్రీ లక్ష్మి నరసింహస్వామి హోమము, శ్రీ సుదర్శణ హోమము, పూర్ణాహుతి అనంతరం అభిజిత్ లగ్న శుభ పుష్కరాంశమేప నందు స్వామి వారి జయంతి మహోత్సవ సంధర్భముగా కళ్యాణోత్సవంనిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సంధర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని,అమ్మవారిని దర్శించుకున్నారు.

## అత్తిరాలలో భక్తిశ్రద్ధలతో గంగా హారతి



రాజంపేట అర్బన్, మే22 ప్రభాతవార్త

వైశాఖ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని జిల్లాలోని ప్రసిద్ధి చెందిన త్రేతేస్వర స్వామి అత్తిరాల గిరి ప్రదర్శన బుధవారం సాయంత్రం భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. త్రేతేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ మండలి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చి స్వామిని స్మరిస్తూ గిరి ప్రదర్శన చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అనంతరం బహుద నది వద్ద నిర్వహించిన గంగా హారతికి భక్తులు పోటెత్తారు. శాస్త్రోక్తంగా హారతిని ఆలయపురోహితులు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో హారతి కార్యక్రమాన్ని భక్తులు చూసి పులకించారు.

## ముద్దనూరు మండలానికి 80క్వింటాల్ వేరుశనగ కాయలు మంజూరు

ముద్దనూరు, మే 22, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని ఆయా రెవెన్యూ గ్రామాల్లో ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ పంటకు సంబంధించి 40శాతం రాయితీతోవేరుశనగ కాయలను పంపిణీ చేసేందుకు 80క్వింటాలు మండలానికి మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట కృష్ణారెడ్డి బుధవారం నాడుతెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దనూరు మండలానికి 80క్వింటాలు ఉన్నతాధికారులు మంజూరు చేశారని తెలిపారు. ఇందులో కదిరి-6(కె-6) మరియుటి.సి.జియస్.1694 రకానికి సంబంధించిన వేరుశనగా కాయలు క్వింటాల్ పూర్తి ధర రూ.9500కాగా ఇందులో 3800రాయితీ పోగా రైతు వాటా 5700చెల్లించాలి అనితెలిపారు. అలాగే కదిరి లేపాక్షి-1812రకం వేరుశనగ కాయలు క్వింటాల్ పూర్తి ధర రూ.8700కాగా 3480రాయితీ పోగా రైతు వాటా 5220 రూపాయలు చెల్లించాలనితెలిపారు. పంట సాగు చేసే రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. వేరుశనగ కాయలు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట సాగు చేయాలని కోరారు. ఒక రైతుకు గరిష్టంగా 3బస్తాలు అనగా 90కిలోలు వేరుశనగ కాయలు 40శాతం రాయితీతో అందిస్తామని తెలిపారు. కావున ఆయా గ్రామాల్లో విత్తన వేరుశనగ కాయలుకావాల్సిన రైతులు ఆర్బీకేల్లో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తదుపరి విత్తన కాయలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పట్టాదారుపాసుపుస్తకం మరియు ముబైల్ నెంబర్ తీసుకొని వెల్లాలని కోరారు.

## శాంతి భద్రతలకు విభాగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు-సీఐ రామాంజులు

ఖాజీపేట, మే 22, ప్రభాతవార్త:

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపైన అయిన చర్యలు తప్పవని సీఐ రామాంజులు పేర్కొన్నారు. బుధవారం నాడు ఖాజీపేటపోలీస్ స్టేషన్ నందు సీఐ రామాంజులు అన్ని పార్టీల రాజకీయ నాయకులకు ఓట్ల లెక్కింపు దినం మరియు తర్వాత రోజు అనుసరించవలసిన విదానాల గురించి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే కేసులు రిజిష్టర్ చేసి జైలుకు పంపుతాం అన్నారు. ప్రస్తుతం 144సెక్షన్ మరియు 30పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున వాటినిఎవరైన ఉల్లంఘించినట్లైయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ... అరాచక శక్తుల అంతు చూసేందుకు పోలీసుల మాక్ డ్రిల్

రాజంపేట అర్బన్, మే22 ప్రభాతవార్త

ఎన్నికల ఫలితాల అనంతరం ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అల్లరి మూకలను అణచివేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు .ఎన్నికల కమిషన్ ఆదేశాలతో రాజంపేట రూరల్ సి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పక్కాగా మాక్ డ్రిల్ నిర్వహించారు , అల్లరి మూకలు ఒక్కసారిగా పోలీసులపై దాడికి దిగితే ఎలా అణిచివేయాలో, అటాకింగ్ చేయాలో జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలా తరిమికొట్టాలో మఫ్టీ లో ఉన్న పోలీసులతో నిర్వహించారు. దాడుల అనంతరం గాయాల గురైతే ఎలా తరలించాలో కూడా పేర్కొన్నారు. మొత్తానికి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్లింగ్ చూసిన విద్యార్థులు జరుగుతుందో అర్థం కాక టెన్షన్ పడ్డారు. మాగ్డిల్ అనంతరం పోలీసులంతా వెను తిరిగి వచ్చేటప్పుడు కానీ అది మాక్ డ్రిల్ అని తెలుసుకోలేక పోయారు.

ఋఋఋ